క్లుప్తంగా

ట్రేడర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

భానుపురి (సూర్యాపేట) : సూర్యాపేట అగ్రికల్చరల్ ట్రేడర్స్ అసోసియేషన్ నూతన కమిటీని సోమవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో గల అగ్రికల్చరల్ ట్రేడర్స్ కార్యాలయంలో ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా చల్లా సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా ముప్పారపు నాగేశ్వరరావు, మాడుగుల నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా దేవిరెడ్డి జానకి రామ్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా కందిమల్ల సత్యనారాయణ, కోశాధికారిగా పాలవరపు శ్రీనివాసు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

13న కంటివైద్య శిబిరం

భానుపురి (సూర్యాపేట) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో ఈనెల 13వ తేదీన సూర్యాపేటకు చెందిన శ్రీకంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండా శ్యాంసుందర్‌రెడ్డి, సుదగాని నాగేశ్వర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించే వైద్య పరీక్షలకు పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగులు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, ఆరోగ్యశ్రీ కార్డుదారులు, జర్నలిస్టులు హాజరు కావాలని కోరారు.

గుంతను పూడ్చాలని అధికారులకు వినతి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని ఎస్సీ మాలకాలనీలో నీళ్లు రాకపోవడంతో 15 రోజుల కిందట పైప్‌లైన్ సరిచేసేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో తవ్విన గుంతను ఇంత వరకు పూడ్చకపోవడంతో ప్రమాదకరంగా మారింది. ఈ గుంత మూలంగా రాకపోకలకు ఇబ్బందులు ఏదురవుతుందని వెంటనే గుంతలను పూడ్చాలని కాలనీవాసులు సోమవారం సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

అర్వపల్లి : మండలంలోని కొమ్మాల గ్రామానికి చెందిన బొల్లెద్దు సైదులు తల్లి నాగమ్మ ఇటీవల మరణించారు. దీంతో సైదులుకు తన స్నేహితులు సోమవారం రూ.11,500 ఆర్థికసాయం అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో స్నేహితులు మల్లయ్య, కుంట్ల గోవర్ధన్‌రెడ్డి, రామిడి వెంకట్‌రెడ్డి, సైదిరెడ్డి, జడ వీరస్వామి, క్రాంతి, దూదిగామ పూర్ణయ్య, గోపి, కె.శ్రీను, పల్స వెంకన్న, అనిల్‌చారి, మల్లికార్జున్ పాల్గొన్నారు.

మందులు, వ్యాక్సిన్‌లు అందజేయాలి

తిరుమలగిరి (తుంగతుర్తి) : జీవాలకు విడతల వారిగా ప్రభుత్వం మందులు, వ్యాక్సిన్‌లు సరఫరా చేసి ఆదుకోవాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య కోరారు. సోమవారం తిరుమలగిరిలో గొర్రెల, మేకల మందలను సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల మేత కోసం ప్రభుత్వం ప్రతి సొసైటీకి 10 ఎకరాల భూమి ఇవ్వాలని కోరారు. గొర్రెలకు, మేకలకు ఉచితంగా ఇన్సూరెన్సు చేయించాలని, గొర్రెల కాపరికి రూ.10 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సొసైటీలు ఉన్న చోట ఎన్నికలు నిర్వహించాలని కోరారు.

కేజీబీవీ సమస్యను పరిష్కరించాలి

భానుపురి (సూర్యాపేట) : జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని కేజీబీవీ చుట్టూ వర్షపు నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో డీఆర్‌డీఓ అప్పారావుకు పలువురు వినతిపత్రం అందించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు భద్రబోయిన సైదులు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్, బీసీ జేఏసీ జిల్లా నాయకులు మదనాచారి, కొమ్ము నాగయ్య, శ్యామ్, భరత్, ప్రణయ్, మహేష్, శ్యాంసుందర్ ఉన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించాలి

సూర్యాపేట అర్బన్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఈనెల 13న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించనున్న ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టి బొమ్మల దహన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేయం) జిల్లా కన్వీనర్ మండారి డేవిడ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి భవన్‌లో జరిగిన ఆ మోర్చా జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుప్పల వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ నాయకులు ఉన్నారు.

వర్షాకాలం.. జర పైలం



సూర్యాపేటలోని సబ్‌స్టేషన్



విద్యుత్ తీగలు మరమ్మతు చేస్తున్న విద్యుత్ ఉద్యోగి

- పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదాలు
- అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు

సూర్యాపేట అర్బన్ : వర్షాకాలం ప్రారంభమైనందున విద్యుత్ ప్రమాదాలు పెరిగే అవకాశం ఉంది. భారీ వర్షాలు, ఈదురు గాలుల కారణంగా విద్యుత్ స్తంభాలు నేలకూలడం, విద్యుత్ తీగలు తెగిపడటం వంటి సంఘటనలు సంభవిస్తాయి. ఈ నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా రైతులు కొన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చని విద్యుత్ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

విద్యుత్ ప్రమాదాలకు కారణాలు..

గ్రామాలలో నివాసాల మధ్య ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కంచెలు లేకపోవడం, ఇళ్లపై నుంచి విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడటం, వ్యవసాయ క్షేత్రాల్లో చేతికి అందే ఎత్తులో తీగలు ఉండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. వర్షాకాలంలో ఈదురు గాలులకు చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడి స్తంభాలు వంగిపోవడం లేదా విరిగిపోవడం కూడా ప్రమాదాలకు దారితీస్తుంది. ప్రమాదాలు జరిగే తీరును పరిశీలిస్తే, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫ్యూజ్ వైర్లు మార్చేటప్పుడు లేదా చిన్న మరమ్మతులు చేసేటప్పుడు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ తగిలే అవకాశాలు ఉన్నాయి. అలాగే, ఈదురు గాలుల వల్ల విద్యుత్ స్తంభాలు నేలకొరిగి తీగలు తెగిపడటం వలన కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. వ్యవసాయ బావుల వద్ద సరైన వైరింగ్ లేకపోవడం వల్ల, లేదా పొలాల్లోని స్టార్టర్ డబ్బా నుంచి మోటార్లకు వెళ్లే వైర్లు పొదల్లో ఉండి గడ్డి కోస్తున్నప్పుడు ప్రమాదాలు జరుగుతాయి.

తీసుకోవాల్సిన జాగత్తలు..

ఈ ప్రమాదాలను నివారించడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. తెగిపడిన విద్యుత్ తీగలను, కరెంటు స్తంభాలను తాకకూడదు. తడిచేతులతో విద్యుత్ స్విచ్‌లు లేదా పరికరాలను ముట్టుకోకూడదు. పశువులను విద్యుత్ స్తంభాలకు సమీపంలో కట్టకూడదు. పొలాల వద్ద మోటార్లను వాడేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద సొంతంగా మరమ్మతులు చేయవద్దు. ఇంటి బయట ఉండే వైరింగ్ సరిగా ఉందో లేదో తరచుగా తనిఖీ చేసుకోవాలి. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతున్నప్పుడు ఇంట్లోని టీవీ, కంప్యూటర్, ఫ్రిడ్జ్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఆపివేయాలి. ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా ఉండవచ్చని అధికారులు తెలియజేస్తున్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే స్థానిక విద్యుత్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.

విద్యుత్ సమస్య వస్తే అధికారులకు చెప్పాలి



గ్రామాల్లో ఎక్కడైనా విద్యుత్ సమస్య వస్తే వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలి. రైతులు పంట పొలాల్లో, బోరు బావుల వద్ద మోటార్లను, స్టార్టర్లను తడి చేతులతో ముట్టుకోకూడదు. ఇంట్లో చిన్న పిల్లలు కరెంటు వస్తువుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలి. స్తంభం నుంచి ఇళ్లకు వచ్చే విద్యుత్ సర్వీస్ వైరు దెబ్బతింటే వెంటనే విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలి. విద్యుత్ సమస్యలు వస్తే సొంతంగా మరమ్మతులు చేసుకోకూడదు. నిపుణులైన కరెంటు మెకానిక్‌లను పిలిపించుకొని మరమ్మతులు చేయించుకోవాలి.

– ఫ్రాంక్లిన్, సూర్యాపేట డిస్కం ఎస్‌ఈ

మార్కెట్ కార్మికుల సంక్షేమమే ధ్యేయం



మార్కెట్‌లో కార్మికులకు దుస్తులు అందిస్తున్న చైర్మన్, వైస్ చైర్మన్

భానుపురి (సూర్యాపేట) : సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పాలకవర్గం పనిచేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ అన్నారు. సోమవారం సూర్యాపేటలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో యార్డులో పనిచేస్తున్న కార్మికులకు దుస్తులను పంపిణీ చేసి మాట్లాడారు. 58 సంవత్సరాలు దాటిన కార్మికులను తిరిగి పనుల్లోకి తీసుకోవద్దని నిబంధన ఉన్నప్పటికీ వారిని తిరిగి తీసుకోవాలని జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు విన్నవించినట్లు తెలిపారు. త్వరలో ఈ అంశంపై సానుకూల సమాచారం రానున్నట్లు వెల్లడించారు. యార్డులో పనిచేస్తున్న మహిళలకు మరుగుదొడ్లు, కార్మికులకు విశ్రాంతి గదులను ఏర్పాటు చేసేందుకు పాలకవర్గం తీర్మానం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి ఫసియోద్దీన్ (ముత్రం), అడ్తి అసోసియేషన్ అధ్యక్షుడు సాగర్, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'ఇంటిగ్రేటెడ్'ను వినియోగంలోకి తెస్తాం

సూర్యాపేట : జిల్లా కేంద్రంలో రూ.35 కోట్ల వ్యయంతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను త్వరలోనే వినియోగంలోకి తెస్తామని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను మార్కెటింగ్, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను గత ప్రభుత్వం ప్రారంభించిన తర్వాత నాలుగు రోజులు మాత్రమే నడిపారని.. గాలి వెలుతురు సరిగా లేక వ్యాపారులు తిరిగి రోడ్లపైకి వచ్చి వ్యాపారాలు కొనసాగిస్తున్నారన్నారు. దీనిపై రెండు మూడు రోజుల్లో కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ఎస్సీ లక్ష్మణ్‌గౌడ్, డీఈ రవికుమార్, మార్కెట్ సెక్రటరీ ఎండి.ఫసియోద్దీన్, మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పరిసరాలను పరిశీలిస్తున్న వేణారెడ్డి, అధికారులు


విదేశీ కంపెనీలను తరిమికొడదాం

ఆత్మకూర్(ఎస్) : భారతదేశంలో నెలకొల్పిన విదేశీ బహుళ జాతి కంపెనీలను దేశం నుంచి తరిమికొట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు అలుగువెల్లి వెంకట్‌రెడ్డి అన్నారు. భారత వ్యవసాయ కార్మిక రంగాన్ని కాపాడాలి–బహుళ జాతి కంపెనీలను తరిమికొట్టాలని కోరుతూ సోమవారం ఆత్మకూర్(ఎస్) మండలం తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశీ కార్పొరేట్ సంస్థల ఏర్పాటులో భారత దేశంలోని చిన్న పరిశ్రమలు మనుగడ కొనసాగించలేక పోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సక్క, పిట్టల లింగయ్య పెడమర్తి వీరయ్య వెంకటయ్య కృష్ణయ్య, భిక్షం తదితరులు పాల్గొన్నారు.



తుమ్మల పెన్‌పహాడ్‌లో దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

ప్రజలకు శుద్ధమైన నీటిని సరఫరా చేయాలి



నీటిశుద్ధి కేంద్రాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి

సూర్యాపేట అర్బన్ : పట్టణ ప్రజలకు శుద్ధమైన నీటిని సరఫరా చేయాలని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ సీహెచ్.హన్మంతరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సూర్యాపేట పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన నీటి శుద్ధి కర్మాగారం (సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్)ను మున్సిపల్ కమిషనర్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. పలు విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యాన్ని నివారించడం, ప్రజలకు పరిశుభ్రమైన నీటిని అందించడం మున్సిపల్ శాఖ ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ ఉన్నారు.

బనకచర్ల ప్రాజెక్ట్‌ను వెంటనే ఆపాలి

తుంగతుర్తి : ఆంధ్రప్రదేశ్‌లో గోదావరిపై అక్రమంగా నిర్మిస్తున్న బనకచర్లప్రాజెక్టును వెంటనే ఆపాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బనకచర్ల ప్రాజెక్టును ఆపాలని తుంగతుర్తి ప్రాంతానికి ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని విడుదల చేయాలని నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. తుంగతుర్తి ప్రాంతానికి సకాలంలో వర్షాలు కురవకపోవడంతో చెరువులు.. కుంటలు పూర్తిగా నిండలేదన్నారు. దీంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దొంగరి శ్రీనివాస్ తునికి సాయిలు, కడారి దాసు ,మట్టిపెల్లి వెంకట్, గోపగాని రమేష్ ,దూదిగాని లింగయ్య,బర్ల సోమన్న, గాజుల యాదగిరి,బూక్య ధర్మ, యాకూ నాయక్ ,దశరద నాయక్ ,పూర్ణ నాయక్, కొండగడుపుల నాగయ్య,తునికి లక్ష్మి ,బోయిని భాస్కర్ ,గోపగాని వెంకన్న ,శంకర్ నాయక్, కళ్యాణ్ ,పోలేపాక పరమేష్ ,కేశవరెడ్డి, తూం బిక్షం, అకారపు భాస్కర్, జటంగి రవి, వెంకట్ నర్సు,చింతకుంట్ల సురేష్ ,మనోజ్, షేక్ జానీ తో పాటు అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన ఆర్పీలు



అదనపు బాధ్యతలు స్వీకరించిన మెప్మా పీడీ సీహెచ్.హనుమంతరెడ్డిని సన్మానిస్తున్న ఆర్పీలు

సూర్యాపేట అర్బన్ : నూతనంగా పీడీ మెప్మాగా అదనపు బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ సీహెచ్.హనుమంత రెడ్డిని సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో ఆర్పీ యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి ఆధ్వర్యంలో సోమవారం కలిసి సన్మానించి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహదారురాలు కట్ట రాజేశ్వరి, కార్యదర్శి కోలమంగా, కోశాధికారి మంత్రాల పద్మ, ఉపాధ్యక్షురాలు గోనె విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

'రెజ్లాంగ్' యాత్రను విజయవంతం చేయాలి

సూర్యాపేట : యాదవ్ అమరవీరుల సంస్మరణార్థం చేపట్టనున్న రెజ్లాంగ్ రజ్ కలశ యాత్రను విజయవంతం చేయాలని శ్రీకృష్ణ ట్రస్టు చైర్మన్ డాక్టర్ వూర రామూర్తి యాదవ్, అఖిల భారత్ యాదవ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు మర్యాద సైదులు యాదవ్ కోరారు. సోమవారం సూర్యాపేటలోని యాదవ్ మహాసభ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. . ఈనెల 13న సూర్యాపేటకు రెజ్లాంగ్ యాత్ర రానుందని పేర్కొన్నారు. సమావేశంలో పెద్ద గట్టు చైర్మన్ నర్సయ్య యాదవ్, వెంకన్న యాదవ్, వీరయ్యయాదవ్, సైదులు యాదవ్ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వైభవంగా బోనాల వేడుకలు

నాగారం: నాగారం మండల పరిధిలోని పసునూరు గ్రామంలో సోమవారం మారమ్మ బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి మారమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు చప్పుళ్ల నడుమ పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

ఆత్మకూర్ (ఎస్) (సూర్యాపేట) : మండల కేంద్రంతో పాటు ఏపూరు గ్రామంలో సోమవారం బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకొని ముత్యాలమ్మ తల్లి ఆలయానికి ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తులు ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సందడి నెలకొంది.



నాగారం: పసునూరు గ్రామంలో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

నులిపురుగులను తరిమి కొట్టాలి

అర్వపల్లి : అర్వపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఎంఈఓ బాలునాయక్ ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. అడివెంల పాఠశాలలో హెచ్‌ఎం ఎల్.యాదమ్మ ఆల్బెండజోల్ పిల్లలకు మాత్రలు వేశారు. ఆయా కార్యక్రమాల్లో వైద్యాధికారి నగేష్‌నాయక్, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, హెచ్‌ఎం విజయలక్ష్మి, సూపర్‌వైజర్ లలిత, పీడీ మల్లేష్, సిబ్బంది వీరయ్య, జ్యోతి, గిరిజ, అంగన్‌వాడీ టీచర్లు కళమ్మ, సరోజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : ప్రతిఒక్కరూ వర్షాకాలం సీజన్‌లో ఆల్బెండజోల్ మాత్రలు వేసుకొని నులి పురుగులను తరిమికొట్టాలని ఆత్మకూర్(ఎస్) తహసీల్దార్ అమీన్ సింగ్ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం ఆత్మకూర్ (ఎస్) మండలం తుమ్మల పెన్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి మౌనిక, ఎంపీడీఓ హసీం, ఎంఈఓ ధారాసింగ్, పాఠశాల హెచ్‌ఎం వెంకన్న, సీహెచ్‌ఓ యాదగిరి, హెల్త్ సూపర్‌వైజర్ సైదులు, మాణిక్యమ్మ, పల్లె డాక్టర్ నాగలక్ష్మి, ఏఎన్‌ఎం లక్ష్మి, వెంకటరమణ, పాల్గొన్నారు.

చివ్వెంల : జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా చివ్వెంలం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి భవాని, తహసీల్దార్ ప్రకాశ్‌రావు, ఎంపీడీఓ సంతోష్ కుమార్, ఎంఈఓ కళారాణి పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణకు కృషిచేయాలి

పెన్‌పహాడ్ : నులి పురుగుల నివారణ కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని తహసీల్దార్ లాలు, వైద్యాధికారి రాజేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జానయ్య, అనంతలక్ష్మి, ఇన్‌చార్జి హెచ్‌ఎం కృష్ణప్రసాద్, హెచ్‌ఈఓ తాడూరి వెంకన్న, హెల్త్ సూపర్‌వైజర్లు వెంకయ్య, పూలమ్మ, వెంకటరమణ పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం తిరుమలగిరిలోని ఎంజేపీ పాఠశాలలో మండల వైద్యాధికారిని వందన విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆదేవిధంగా మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలు, జూనియర్ కాలేజీలో 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ 400 ఎంజీ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ వందన ప్రిన్సిపాల్ సునీత, సూపర్‌వైజర్ స్వరూపకుమారి, హెల్త్ అసిస్టెంట్ నర్సింహారెడ్డి, పి.విజయ్, పాల్గొన్నారు.

నాగారం : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం వైద్యశాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్, మండల పరిధిలోని నాగారం బంగ్లా విజయనగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో నులిపురుగుల నివారణకు విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక తహసీల్దార్ హరికిషోర్‌శర్మ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మారయ్య, ఎంఈఓ వాసం ప్రభాకర్, మండల వైద్యాధికారి డాక్టర్ యనగందుల నాగరాజు, సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, హెచ్‌ఎంలు జ్ఞానేశ్వరచారి, కమల, హెల్త్ ఎడ్యుకేటర్ విమలమ్మ, పీహెచ్ఎన్ఓ అరుణకుమారి పాల్గొన్నారు.

తుంగతుర్తి : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను డాక్టర్ లింగమూర్తి పంపిణీ చేశారు. మండలంలోని అంగన్‌వాడీ, ప్రభుత్వ, ప్రైవేటు, ప్రాథమిక ,ఉన్నత పాఠశాలల ,గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రవికుమార్, ఏఎన్‌ఎంలు ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : నులి పురుగుల నివారణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఎంఈఓ రాములునాయక్, మండల వైద్యాధికారి సందీప్ అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు కలిగిన వారికి ఆల్బెండజోల్ 400 ఎంజీ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వంశీ, ఎంపీఓ శశికళ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని మండల వైద్యాధికారిణి అమూల్య అన్నారు. సోమవారం నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ తీసి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ శ్రీనివాస్, ఎంపీహెచ్‌ఎస్‌లు శ్రీలక్ష్మి, జానకమ్మ,ఏఎన్‌ఎం పల్లవి, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, పాల్గొన్నారు.



అర్వపల్లి : అడివెంల పాఠశాలలో విద్యార్థికి ఆల్బెండజోల్ మాత్ర వేస్తున్న హెచ్‌ఎం, వైద్యసిబ్బంది



ఆత్మకూర్ (ఎస్) : విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు ఇస్తున్న అధికారులు



తిరుమలగిరి : విద్యార్థికి మాత్రలు పంపిణీ చేస్తున్న డాక్టర్ వందన

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చివ్వెంల : చివ్వెంల మండలంలోని కుడకుడ గ్రామ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతు నేపథ్యంలో మంగళవారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నామని ట్రాన్స్‌కో ఏఈ మల్లయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కుడకుడ, స్నేహనగర్, వినాయక నగర్, జీఎంఆర్ టౌన్ షిప్, ఎస్సీ కాలనీ, ఐలాపురం, కోమటికుంట, గాయంవారిగూడెం గ్రామాల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, ఆయా గ్రామాల ప్రజలు తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నూతనకల్ : నూతనంగా పట్టాదారు పాస్‌బుక్ పొందిన రైతులు రైతుబీమా పథకానికి ఈ నెల 13 వరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మురళీబాబు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

గిరిజనుల సంప్రదాయానికి ప్రతీక తీజ్



సూర్యానాయక్ తండాలో తీజ్ వేడుకల్లో పాల్గొన్న గిరిజనులు

చివ్వెంల(సూర్యాపేట) : గిరిజనుల సంప్రదాయానికి తీజ్ పండుగ ప్రతీక అని లంబాడీ విద్యార్థి సేనా రాష్ట్ర అధ్యక్షుడు ధరావతు బాలునాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావతు వీరన్ననాయక్ అన్నారు. సోమవారం మండలంలోని సూర్యానాయక్ తండాలో నిర్వహించిన తీజ్ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ధరావతు లాలునాయక్, భద్రునాయక్, రామోజీనాయక్, కురువా నాయక్, శంకర్‌నాయక్, చందునాయక్, బాలాజీనాయక్, పాండునాయక్, నాగరాజునాయక్, సైదానాయక్, పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట) : మండల వ్యాప్తంగా తీజ్ వేడుకలను సోమవారం గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన యువతులు తొమ్మిది రోజుల పాటు నియమనిష్ఠలతో బుట్టలలో పెంచిన గోధుమ మొలకలను పందిరి నుంచి తీసి నృత్యాలు చేస్తూ తండాల శివారులోని నీటిలో వదిలారు.



తీజ్ వేడుకల్లో పాల్గొన్న గిరిజనులు



తీజ్ వేడుకల్లో పాల్గొన్న గిరిజనులు

సూర్యాపేట : ప్రకృతిని పూజించే గిరిజన జాతి సంస్కృతి సంప్రదాయాలు ఎంతో గొప్పవని అఖిల భారత బంజార సేవా సంఘ్ (ఏఐబీఎస్ఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు లూనావత్ పాండు నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బంజారా భవన్‌లో తీజ్ నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోధుమ నారు బుట్టలతో వచ్చిన యువతులు, మహిళలు, చిన్నారులు ఆనందంగా ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, బంజారా నాయకులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని వినతి

నూతనకల్ : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి మాట్లాడుతూ.. అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పలు సమస్యల పరిష్కారం కోసం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు తొట్ల లింగయ్య, పులసరి వెంకటముత్యం, సామ వెంకట్‌రెడ్డి, బాణాల నర్సిరెడ్డి, పెద్దింటి వినయ్‌రెడ్డి, కూసు బాలకృష్ణ, దాసరి రవి, అశోక్ పాల్గొన్నారు.